# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 4 ఏప్రిల్ 2024


## గుండ్ల మద్దతు కోసం జిల్లా నాయకులు ప్రయత్నాలు..!

యువతలో మంచి పట్టున్న నేతగా గుండ్ల మహేందర్ రెడ్డి ..!

ఎలాగైనా "గుండ్ల ను ప్రసన్నం చేసుకోవాలని చూస్తున్న ఇద్దరు నేతలు..!

- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చాటనున్న మహేందర్ రెడ్డి ..!

-మరి మహేందర్ రెడ్డి మద్దతు ఎవరికి?




వివరాలు 3లో


## కాంగ్రెస్‌లోకి.. గడప దేవేందర్

-మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక




వివరాలు 4లో


## మాదిగల మద్దతు బీఆర్ఎస్ కే

- బీఆర్ఎస్ తోనే మాదిగ జాతి అభివృద్ధి
- మాదిగలకు విస్మరించిన కాంగ్రెస్ కు ఓటెయ్యం
- కడియం శ్రీహరి మాదిగ ఉపకులమని చెప్పుకోవడం సిగ్గుచేటు
- వరంగల్ కడియం కావ్యకు మాదిగలు ఓటెయ్యొద్దు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దబ్బెట శ్రీనివాస్
- సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశం




వివరాలు 5లో


# కష్టపడండి.. కలిసి కట్టుగా ముందుకు సాగండి..!

- మెదక్ సీటు మనకు ప్రతిష్టాత్మకం.
- మహనేత ఇందిరా గాంధీ ప్రాతినిథ్యం వహించిన స్థానం ఇది..
- మెదక్ లో పార్టీ కి పూర్వవైభవం తీసుకుని వద్దాం.
- సీటును కాంగ్రెస్ ఖాతాలో వేద్దాం.
- మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జి లు శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గల ఇంచార్జిలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహనేత ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బిజెపి పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని ఇదే అదనుగా నాయకత్వమంతా కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని ప్రచారంలో మన పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పటాన్ చెరు ,నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిలు కాటా శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,పూజాల హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బకు దూరంగా ఉందాం

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో తీవ్రమైతున్న ఎండలు , వేడిగాలులు కారణంగా ప్రజలు వడదెబ్బకు గురైయ్యే ప్రమాదం వున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో వడ దెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే గోడ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్నం 12 గంల నుండి సాయంత్రం 3 గంటల మధ్య బయటకు రాకూడదని , ఒక వేళ తప్పని సరిగా బయటకు వెళ్ళవలసి వస్తే , తలపై టోపీ , రూమాల్, ఛత్రి లాంటివి ధరించాలన్నారు . కాళ్ళకు చెప్పులు ధరించాలని, తరచూ నీళ్ళు త్రాగాలని, వేళకు భోజనం చేయాలని తెలియ జేశారు. వడ దెబ్బకు గురియైన వ్యక్తిని నీడలోనికి తీసుకు వెళ్లి తడి బట్టతో శరీరాన్ని తుడవాలని, కొబ్బరి నీళ్ళు , ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం , ఓ ఆర్ స్ ద్రవాన్ని త్రాగించాలని సూచించారు. తీవ్రమైన వడదెబ్బకు గురైన వ్యక్తి ని 108 వాహన సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని అన్నారు. అంతే కాక లేతరంగు నూలు దుస్తులనే ధరించాలని, మత్తు పానీయాలు సేవించరాదని , మసాలాతో కూడిన అహర పదార్థాలు భుజించరాదని, శుభ్రమైన త్రాగునీటినే తీసుకోవాలన్నారు.

# త్రాగునీటి ఎద్దడి నివారణకు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ

- వారీగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా పగడ్బందీగా చర్యలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- గ్రామపంచాయతీ, హాబిటేషన్ల వారీగా జనాభాను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయడం
- తాగునీరు సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలి
- టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు **9391942254**
- మన ఊరు మనబడి అర్థసస్టింగ్ వర్క్స్ వేగవంతం
- అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు








మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో తహసిల్దార్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లాలో త్రాగునీడి ఎద్దడి నివారణ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల పనిదినాలు, మన ఊరు మనబడి అర్ధసస్టింగ్ వర్క్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల మానిటరింగ్, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్నింటిపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలోని మెదక్, నర్సాపూర్ మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఎక్కడైనా తాగునీరు సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తాగునీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులు స్వీకరించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రతి గ్రామానికి 100% త్రాగునీరు అందించడం లక్ష్యంగా అధికారులు పనిచేయాలని గ్రామపంచాయతీ మున్సిపల్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని దీనికి సంబంధించి నీటి సరఫరా చేయడానికి గ్రామపంచాయతీ హాబిటేషన్స్ జనాభాను లెక్కించి తద్వారా చర్యలు చేపట్టాలని ఇంటర్నల్ బోర్వెల్ సంపులు గుర్తించాలని వ్యవసాయ బోర్లు ఖాళీగా ఉన్న పక్షంలో రైతులు దగ్గర నుండి విల్లింగ్ తీసుకొని అందుబాటులో పెట్టుకోవాలన్నారు . బల్క్ ఇంటర్నల్ సోర్స్, అగ్రికల్చర్, ఇవన్నీ ఉన్నా కూడా తాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినచో ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా గ్రామాల్లో ప్రజలకు తెలియజేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ప్రజల సమన్వయం చేసుకొని ఎలాంటి ఇబ్బందులు ఉన్న మేమున్నామంటూ భరోసా ఇస్తూ త్రాగునీటి కొరతను నివారించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు నర్సరీలను పచ్చదనం పెంపొందించే విధంగా నిర్వహించాలని, మన ఊరు -మనబడి అర్ధస్టింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల మనిటరింగ్ చేపట్టాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలు, గ్రామపంచాయతీ వర్కర్స్ ఉదయం 11 గంటల లోపు వారి పనిని పూర్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సన్ స్ట్రోక్ తో ఎవరు ఇబ్బంది పడకూడదని ముఖ్యంగా 12 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఎవరు ఎండలో తిరగద్దని అత్యవసరమైతే టోపీలు, గొడుగులు ఉపయోగించివారి పనులను చేసుకోవాలన్నారు. కూలీలు పని చేసే ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఎవరికైనా డిహైడ్రేషన్ గురి అయిన పక్షంలో చల్లటి త్రాగునీరు అందించడంతోపాటు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఈ ఈ మిషన్ భగీరథ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ. 5.48 లక్షలు



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : శ్రీ తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.5.48 లక్షలు వచ్చిందని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం తునికి నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు భక్తుల మధ్య, ఆలయ అధికారుల మధ్య లెక్కించారు. మూడు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయం లెక్కించగా వచ్చిన డబ్బులను అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని డబ్బులను ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని అయన అన్నారు . ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆలయ ఈవో శివ రుద్రప్ప, తునికి ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , సిబ్బంది రాజు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాములు, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు భక్తులు ఉన్నారు.

# పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ :మంగళవారం రాత్రి సదాశివపేట పట్టణంలోని అరవ వాడు సిద్దపూర్ కాలనీలో రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని మైనార్టీ సోదరీ సోదరీమణులకు కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎండి చోటు బాయ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి సి హెచ్ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలా వేలా ఇలాంటి మహోన్నత కార్యక్రమం దానధర్మాలు చేయడం సమాజంలో మంచి పరిణామం అని చోటు బాయ్ సేవలు మరిన్ని ఇలాగే జరపాలని ఆమె చోటుబాయిని అభినందించడం జరిగింది. ముస్లిం సోదరీమణులకు నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఎండి చోటు బాయ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి సదాశివపేట పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ పట్టం సుభాష్ సిద్దన్న పాటిల్ రమేష్ గుండు రవి అనీష్ వసీం బాబార్ జాకీర్ సాబీర్ నిషిత్ తదితరులు ముస్లింలు సోదరులు సోదరీమణులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది.

# సకాలంలో ఇంటి పన్ను చెల్లించి రాయితీ పొందండి

## మున్సిపల్ పట్టణాభివృద్ధి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహిజొద్దీన్



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహిజొద్దీన్ విలేకరుల సమావేశంలో తెలిపారు. 2024 – 25 ఆర్థిక సంవత్సరం నకు ఆస్థి పన్ను, (ప్రాపర్టీ టాక్స్), ఇంటి పన్ను, నల్ల బిల్లులు చెల్లించే మొత్తం నుంచి 5% ఐదు శాతం మినహాయింపు రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించి ఐదు శాతం పన్ను రాయితీ పొందవచ్చని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ పీజులు, అడ్వర్టైజ్ మెంట్ ఫీజులు మున్సిపల్ ఆఫీస్ లోని బిల్ బిల్లును చెల్లించాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రఘువరన్, అర్.ఐ రమేష్, దుర్గయ్య, ప్రశాంత్, మమత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# తాగునీరు సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలి

అదనపు కలెక్టర్ రమేష్ టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 వరకు గ్రామపంచాయతీలకు 9500040589, మున్సిపాలిటీలకు 7396907444 మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10,గ్రామ పంచాయతీలకు 7702824957,మున్సిపాలిటీలకు 9381369485,జిల్లాలోని మెదక్ , నర్సాపూర్ నియోజకవర్గాలలో మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఎక్కడైనా తాగునీరు సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలని అదనపు కలెక్టర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో తాగునీరు సమస్యలపై వచ్చే ఫిర్యాదులు స్వీకరించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని వెల్లడించారు.తాగునీరు సమస్య ఉంటే వెంటనే పై టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. వారు సంబంధిత అధికారులకు తెలిపి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.

# దొడ్డి కొమురయ్య కురుమ జయంతి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : దొడ్డి కొమురయ్య కురుమ జయంతి సందర్భంగా జిల్లా కురుమ సంఘం యువత అధ్యక్షులు ప్రవీణ్ కురుమ అధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు ప్రవీణ్ కురుమ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య అతను చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు నేటి యువత దొడ్డి కొమురయ్యను ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు నేటి యువతే రాబోయే రోజుల్లో దేశాన్ని పాలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుష్ప నాగేష్, చర్యల ఆంజనేయులు, వెంకటాపురం నాగేష్, మల్లేశం, పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీని, ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని మర్మాముల గ్రామంలో గల నర్సరీని గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రామ్మోహన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ వచ్చే హరితహారం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండాలన్నారు. మొక్కలకు ఎప్పటికప్పుడు సస్య రక్షణ అందిస్తూ మొక్కలు ఎండిపోకుండా రోజు నీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలకు కూలీ డబ్బులు ఎక్కువగా వచ్చే విధంగా కొలతల ప్రకారం పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. పని ప్రదేశంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటున్నందున కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడదెబ్బ తగలకుండా మంచినీటి సౌకర్యం టెంటు సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాజా మోహినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రేణుక, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం పునరుద్ధరణ



మద్దూర్/దూళ్మిట్ట, మేజర్ న్యూస్ : మండలంలోని కొండాపూర్ గ్రామం నుండి హుస్నాబాద్ వరకు హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బుధవారం పునరుద్ధరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం ఉదయం సాయంత్రం వేళల్లో గతంలో నడిచిన బస్సు సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించాలని గ్రామ ఎంపీటీసీ నముక్, దీప్లా నాయక్, పలువురు గ్రామస్తులు ఆర్టీసీ డిపో మేనేజర్ ను, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి మెమోరాండం అందజేయడం జరిగిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో తిరిగి ఉదయం సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం పునరుద్ధరణకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆర్టీసీ బస్సుకు పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నముక్, ధరావత్ దిప్ల నాయక్, కొయ్యడ భీమయ్య, అల్లం రాజకుమార్, సాగర్, మొగిలయ్య, రూప్ సింగ్, చిరంజీవి బస్సు డ్రైవర్, కండక్టర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల మద్దతు కోసం జిల్లా నాయకులు ప్రయత్నాలు..!

యువతలో మంచి పట్టున్న నేతగా గుండ్ల మహేందర్ రెడ్డి ..!

ఎలాగైనా "గుండ్ల ను ప్రసన్నం చేసుకోవాలని చూస్తున్న ఇద్దరు నేతలు..!

– పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చాటనున్న మహేందర్ రెడ్డి ..!

–మరి మహేందర్ రెడ్డి మద్దతు ఎవరికి?



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం ప్రాంతంలోని రాజకీయాల్లో మంచి పట్టున్న నేతగా "గుండ్ల మహేందర్ రెడ్డికి మంచి పేరు ఉంది.ఈ మధ్య జరిగిన తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలకు ముందు బి.ఆర్ ఎస్ పార్టీని వీడి బీ.ఎస్ పి పార్టీలో చేరిన ఈ నేత కు బొల్లారం వ్యాప్తంగా యువత మెచ్చిన నేతగా యువతలో మంచి పట్టు ఉంది. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ నేత ప్రత్యేక ముద్ర వేయనున్నారు.మరి ఈ నేత అడుగులు ఎటువైపు పడనున్నాయి? ఈ నేత తన మద్దతు ఏ పార్టీ నాయకునికి ఇవ్వనున్నారు..? అనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.గత శాసనసభ ఎన్నికలలో బి ఎస్ పి అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో తో ధీటుగా ఓట్లు సాధించారు..మాస్ లీడర్ గా ఎప్పుడు ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ముందు కు వెళ్ళుతున్నారు.గత కరోనా సమయం లో తన వార్డు లోని ప్రజలకు నిత్యావసర వస్తువుల దగ్గరుండి అందజేసి, మున్సిపల్ సిబ్బంది, పాత్రికేయులకు సైతం అందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.తన ఆరో వార్డు లో పారిశుద్ధ్యం, రక్షిత మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను దగ్గర ఉండి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ,తన ప్రజలకు తలలో నాలుక వ్యవహరించారు.ఏది ఏమైనా పార్లమెంటు ఎన్నికల్లో ఆయన ఏ పార్టీ వైపు మొగ్గు చూపతారో ఇతర పార్టీల కు ఎంతో కొంత ప్రభావం చూపే అవకాశం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పూర్తయిన మొదటి విడత ర్యానీడమైజేషన్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికలు 2024 ఈవీఎం మిషన్ల మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి. పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో ఈవీఎం మిషన్ల రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి నేతృత్వంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు మరియు రెవెన్యూ అదికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ప్రక్రియలో జిల్లాలోని 4 నియోజకవర్గాలకు ఈవిఎం మిషన్ల లో బాలెట్ యునిట్స్ 1439, కంట్రోల్ యునిట్స్ 1439, వివి ప్యాట్ 1611 మిషన్ల ను నియోజకవర్గ ఎఆర్ఓ లకు అప్పగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఎఆర్ఓ రామ్మూర్తి, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి కె. లింగమూర్తి, బిజేపీ పార్టీ ప్రతినిధి కళ్యాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్

## బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మాదిగలకు పెద్దపీట వేస్తమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడం ఏమిటని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బెల్లే రాములు, ముత్యాల కనకయ్య ప్రశ్నించారు. బుదవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బి అర్ ఎస్ ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో అన్ని విధాలుగా అన్ని పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరడం సరికాదన్నారు. తెలంగాణలో ఉన్న మూడు ఎస్సీ రిజర్వ్డ్ స్థానాలలో ఒక్క మాదిగకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వలేదని అన్నారు. ఇన్ని రోజులు మాల అని చెప్పుకొని ఈరోజు మాదిగ ఉపకులమని చెప్పుకోవడం కడియం శ్రీహరికి తగదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఇన్ని రోజులు మాదిగలకు సరైన అవకాశాలు కల్పించిందని ఇక ముందు కూడా కల్పిస్తుందన్నారు. బి అర్ ఎస్ ఇప్పటికే మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎంపీ టికెట్ కేటాయించిందని, అదే కాకుండా వరంగల్ లో కూడా మాదిగ సామాజిక వర్గానికి కేటాయిస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. మాదిగ ఉప కులం అని చెప్పుకునే కడియం శ్రీహరి కూతురైన కావ్యకు మాదిగలు ఎవరు కూడా ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. అదేవిధంగా కడియం కావ్య ఒక ముస్లింను పెళ్లి చేసుకుందని, తను ఎలా మాదిగ అవుతుందని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలందరూ మాదిగలకు ప్రాధాన్యత కల్పించిన బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో నడిమల కనకయ్య, ఎర్ర యాదయ్య, కనకయ్య, పెద్ది బిక్షపతి, రాజు, అశోక్ పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ముందుండాలి



బెజ్జంకి,సూర్యన్యూస్: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో ముందుండాలని సెయింట్ విన్సెంట్ పల్లోటి ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ప్యూలా పేర్కొన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలోని యశోద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని మండలంలోని రేగులపల్లె సెయింట్ విన్సెంట్ పల్లోటి పాఠశాల విద్యార్థులు సందర్శించి వారు సేకరించిన 50 కిలోల బియ్యం,పండ్లు,నిత్యవసర సరుకులను ఆశ్రమంలోని వృద్ధులకు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు వృద్ధులను తాత,అమ్మ అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కాసేపు సరదాగా గడిపారు.పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దుర్గమ్మ ఆలయ ఉత్సవాలు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పేటలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయ ఉత్సవాలు 4 నుంచి 9 వ తేది వరకు నిర్వహించనున్నారు. ఆలయ నిర్మాణ పనులు పూర్తయి రంగులు ఇతర పనులు చేపట్టారు. ఆలయం ఉత్సవాల్లో అమ్మవారి ప్రతిష్టాపన, ధ్వజరోహన, హోమ కార్యక్రమాలు, బోనాలు, బండ్ల ఊరేగింపు కార్యక్రమాలను ఆరు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యవర్గం తెలిపింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌లోకి గడప దేవేందర్

-బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్
-మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
-వారితోపాటు లంబాడి ఐక్యవేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ జైపాల్ నాయక్



తూప్రాన్:-మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని మెదక్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గడప దేవేందర్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. వారితో పాటు లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు రాథోడ్ జైపాల్ నాయక్ పలువురు సర్పంచులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున గజ్వేల్ లోని నర్సారెడ్డి నివాసంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి, వైస్ చైర్మన్ సంద్యాల శ్రీనివాస్ కౌన్సిలర్లు రవీందర్ గుప్తా భగవాన్ రెడ్డి శ్రీశైలం గౌడ్ రవీందర్ రెడ్డి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గర్గే నర్సింగ్ రావు,కుమార్ నాగరాజు,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో వాహనాల తనిఖీల్లో లక్ష రూపాయలు సీజ్

: ఎస్సై శివానందం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం బైపాస్ రోడ్డు వద్ద వాహనాలు పోలీసులు తనిఖీ చేస్తుండగా లక్ష రూపాయలు నగదు ఏ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న నాందేడ్ కు చెందిన గీత కులకర్ణి వద్ద నుండి లక్ష రూపాయలు నగదును సీజ్ చేసి రసీదు అందజేశారు. డబ్బులకు సంబంధించిన సరైన ఆధారాలు చూపించి డబ్బులు తీసుకెళ్లాలని ఎస్సై శివానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మి,

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు 7న పరీక్ష..

బెజ్జంకి,సూర్యన్యూస్:మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం ఏప్రిల్ ఏడో తేదీన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్జీత్ కౌర్ బుధవారం తెలిపారు.6వ తరగతిలో ప్రవేశాల కోసం ఉదయం10 నుంచి12 గంటల వరకు 7 నుంచి10వ.తరగతి ప్రవేశాల కోసం మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అర్జీత్ కౌర్ పేర్కొన్నారు.పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు https://telanganams.cgg.gov.in వెబ్సైట్ నుండి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.

# నీటి ఎద్దడి సమస్యకు నివారణ చర్యలు

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలు చేపట్టాలని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి వాటర్ క్లోరోస్కోప్ టెస్టింగ్ పై పంచాయితీ కార్యదర్శులకు, వాటర్ మెన్స్ ఈజీఎస్ అధికారులకు, ఆశా వర్కర్లకు, శిక్షణ అందించారు. అనంతరం ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో వేసవి కాలం సందర్భంగా నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఏప్రిల్ మాసం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లాలని బయటికి వెళ్లేటప్పుడు గొడుగు పలుచటి వస్త్రాలు క్యాపులు లాంటివి ధరించి వెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వేసవికాలం సందర్భంగా ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని ఎక్కువగా బయట తిరగకూడదని ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని మద్దూర్ లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రజిత డాక్టర్ స్టువర్ట్ సన్, ఈజీఎస్ అధికారులకు ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ ఖాజా





మోహన్ ఉద్దీన్, మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి, మద్దూర్ లద్నూర్ ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, ఈసీ పరశురాములు పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లు వాటర్ మెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన....

## ఏం పి ఓ నరేందర్ రెడ్డి ఏ పి ఎం డాకాయ్య ఐ కే పి సిబ్బంది

దుబ్బాక ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఐ కే పి ద్వార నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. రామేశ్వరంపల్లి, చిట్టాపూర్, ఎనగుర్తి, బొప్పాపూర్, చౌదర్పల్లి, గోసన్పల్లి, గంభీర్పూర్, ఆరేపల్లి, చీకోడ్, కమ్మర్పల్లి, అచ్చుమాయిపల్లి, పరశురాంనగర్, నర్లెంగడ్డ, పద్మశాలిగడ్డ, బల్వంతపూర్ మొత్తం 15 గ్రామాలలో ఐకెపి సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడమైనది. ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎంపీఓ నరేందర్ రెడ్డి ఏపీఎం డాకయ్య సీసీలు ఆనంద్, సిహెచ్ పరశురాం, డి. నర్సింలు, టీ పరుశురాం, బి.విజయ అయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు శిరీష్ నరేందర్ రెడ్డి, నీరజ, మధు, రఘురామకృష్ణ, శ్రవణ్, చంద్రయ్య, కిషన్ మొదలగువారు, అగ్రికల్చర్ ఏఈఓ లు రేణుక, హస్మ మరియు జిపి స్పెషల్ ఆఫీసర్లు, గ్రామస్థాయి అధికారులు, వివోఏలు, ఐకెపి కొనుగోలు కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల రైతులు, పెద్దలు, హమాలీలు మరియు చికోడ్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ హాజరైనారు. మండలంలో మొత్తం ఐకెపి ద్వారా 27 కొనుగోలు కేంద్రాలకు 16 కొనుగోలు కేంద్రాలుప్రారంభించబడినాయి మిగతా 11 ఐకెపి ద్వారా నిర్వహించే కొనుగోలు కేంద్రాలు ఈ నెల 04 నుండి ఈ క్రింద తెలిపిన గ్రామాల్లో ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. హసన్ మీరాపుర్, తిమ్మాపూర్ , పద్మనాభునిపల్లి, హబ్సిపూర్ , పెద్దగుండవెల్లి, పోతారం , తాళ్లపల్లి , రాజక్కపెట్ ఎల్లాపూర్ , శిలాజి నగర్, వెంకటగిరి తండా కొనుగోలు కేంద్రాలను జిపి స్పెషల్ ఆఫీసర్లు , పంచాయతీ సెక్రెటరీలు, అగ్రికల్చర్ ఏఈఓలు గ్రామస్థాయి అధికారులు వివోఏ లు, కొనుగోలు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, హమాలీల ఆధ్వర్యంలో ప్రారంభించబడును. ప్రారంభోత్సవ



కార్యక్రమాలకు మండల స్థాయి అధికారులు సందర్శిస్తారు. దుబ్బాక మండలంలోని వివిధ గ్రామాల రైతులందరూ ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు ధాన్యాన్ని సెంటర్ కు తీసుకువచ్చి మద్దతు ధరను పొంది సద్వినియోగం చేసుకోగలరన్నారు. అదే విధంగా రైతులందరూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సందర్భంలో మీ యొక్క ఆధార్ కార్డు. ఆధార్ కార్డుకు లింకు చేయబడిన మీ మొబైల్ తీసుకు రాగలరు మీ మొబైల్ నెంబర్ కు వచ్చే ఓటీపీని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకుతెలియజేయాలి ముఖ్యంగా ఐరిష్ ద్వారా రైతు వివరాలను ఆధార్ కార్డు ప్రకారం ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు అప్డేట్ లేని రైతులు వెంటనే మీ ఆధార్ కార్డుని మీ సేవ సెంటర్ లో ఆధార్ సెంటర్ గల బ్యాంకును సందర్శించి, ఆధార్ అప్డేట్ వా చేసుకోగలరు. ఆధార్ కార్డులో ఐరిష్ అప్డేట్ లేనట్లయితే రైతు నమోదు చేయడం వీలుకాదు. రైతులందరు గమనించి సహకరించగలరని కోరుచున్నామన్నరు.

# బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది.

## – కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి

రాయపోల్, మేజర్ న్యూస్: రాష్ట్ర నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి బుధవారం మెదక్ ఇన్చార్జి దేవదాయ శాఖ మంత్రి సురేఖఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ కాంగ్రెస్ పార్టీ పార్టీలోకి మోహన్ రెడ్డిని ఆహ్వానించారు . అనంతరం మామిడి మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, దామోదర రాజనర్సింహను హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం పార్టీ నాయకులతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, చాగండ్ల నరేంద్రనాథ్, సిద్దిపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల మద్దతు బీఆర్ఎస్ కే

- బీఆర్ఎస్ తోనే మాదిగ జాతి అభివృద్ధి
- మాదిగలకు విస్మరించిన కాంగ్రెస్ కు ఓటెయ్యం
- కడియం శ్రీహరి మాదిగ ఉపకులమని చెప్పుకోవడం సిగ్గుచేటు
- వరంగల్ కడియం కావ్యకు మాదిగలు ఓటెయ్యద్దు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దబ్బెట శ్రీనివాస్
- సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ వద్ద విలేకరుల సమావేశం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మాదిగ సామాజిక అభివృద్ధి కి కృషి చేసిన బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని, ఎంపీ ఎన్నికల్లో తామంతా బీఆర్ఎస్ కే ఓటు వేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దబ్బెట శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. మాదిగలకు పెద్దపీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక ఎంపీ సీటు కూడా కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరడం సరికాదన్నారు. తెలంగాణలో ఉన్న మూడు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలలో ఒక్క మాదిగకు కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు మాల అని చెప్పుకున్న కడియం శ్రీహరి నేడు తనది మాదిగ ఉపకులమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే మాదిగలకు సరైన అవకాశాలు కల్పించిందని, మాదిగ సామాజిక అభివృద్ధి కి కృషి చేసిందన్నారు. ఇక ముందు కూడా తమను ఆదుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఇప్పటికే మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎంపీ టికెట్ కేటాయించిందని, అదే కాకుండా వరంగల్ లో కూడా మాదిగ సామాజిక వర్గానికి కేటాయిస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. మాదిగ ఉప కులం అని చెప్పుకునే కడియం శ్రీహరి కూతురైన కావ్యకు మాదిగలు ఎవరు కూడా ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. అదేవిధంగా కడియం కావ్య ఒక ముస్లింను పెళ్లి చేసుకుందని, తను ఎలా మాదిగ అవుతుందని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలందరూ మాదిగలకు ప్రాధాన్యత కల్పించిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగి రాజు, పుల్లూరు మహేందర్, పెండెల సంతోష్, రాజేందర్, ప్రశాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మనిషి మనుగడ టెక్నాలజీతో ముడిపడి ఉంది

## –సిద్దిపేట సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మనిషి మనుగడ టెక్నాలజీతో ముడిపడి ఉందని, విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుదవారం సైబర్ జగ్రూత్ దివాస్ కార్యక్రమాల్లో బాగంగా సీపీ అనురాధ ఆదేశాల మేరకు ఇర్కోడ్ మోడల్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై రూరల్ సిఐ శ్రీను, ఎస్ఐ అపూర్వరెడ్డి లతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, మొబైల్ ఫోన్ల కు గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. ఆయనతో పాటు మిట్టపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ స్టూడెంట్స్ కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ శ్రీకాంత్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాములోరి ఉత్సవాలకు ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

## మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ

తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ సీతా రామచంద్ర స్వామి ల తిరు కళ్యాణం కోసం బుధవారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. 2024 సంవత్సరానికి గాను నూతన కమిటీ ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ఘనంగా నిర్వహించడానికి అన్ని కులాల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. తూప్రాన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్వర్యంలో అన్న దానం నిర్వహించడానికి నిర్ణయించారు. డెకరేషన్ ను ముత్యాల పందిరి వేయించడానికి ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అలాగే ముఖ్యంగా పుస్తే మట్టెలు చేయించి సమర్పించడానికి నాయకులు, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు అంగీకరించారు. అలాగే సాయంత్రం భక్తుల కోసం భక్తి పాటల కచేరి ఆర్కెస్ట్రా ను కౌన్సిలర్ జమాల్ పూర్ నర్సోజి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ సభ్యులు, పెద్దమనుషులు, పని బాటల వారు, పురోహితులు, గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ జోరుగా ఇంటింటి ప్రచారం

## –బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: దేశ భద్రత కోసం దేశ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లాల జిల్లెల్ల రమేష్ గౌడ్ కోరారు. బుధవారం నారాయణరావుపేట మండల శాఖ అధ్యక్షుడు పొన్నాల బాబు ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లాల రమేష్ గౌడ్ తో కలిసి నారాయణరావుపేట మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావు ను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగేల స్వామి, పిట్ల భూమయ్య, కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


# రాములోరి ఉత్సవాలకు ఏర్పాట్లపై సన్నాహక సమావేశం





తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ సీతా రామచంద్ర స్వామి ల తిరు కళ్యాణం కోసం బుధవారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. 2024 సంవత్సరానికి గాను నూతన కమిటీ ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ఘనంగా నిర్వహించడానికి అన్ని కులాల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. తూప్రాన్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అద్వర్యంలో అన్న దానం నిర్వహించడానికి నిర్ణయించారు. డెకరేషన్ ను ముత్యాల పందిరి వేయించడానికి ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అలాగే ముఖ్యంగా పుస్తే మట్టెలు చేయించి సమర్పించడానికి నాయకులు, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు అంగీకరించారు. అలాగే సాయంత్రం భక్తుల కోసం భక్తి పాటల కచేరి ఆర్కెస్ట్రా ను కౌన్సిలర్ జమాల్ పూర్ నర్సోజి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ సభ్యులు, పెద్దమనుషులు, పని బాటల వారు, పురోహితులు, గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.

# ఎలక్టోరల్ బాండ్స్ భారతదేశంలో అతిపెద్ద కుంభకోణం

● ఈడి, ఐటీ సంస్థలను ప్రయోగించి వెలాది కోట్ల దోపిడీకి పాల్పడ్డ బీజేపీ ● కార్పొరేట్ కంపెనీలను భయబ్రాంతులకు గురి చేసి దోచుకున్న మోడీ ప్రభుత్వం ● బీజేపీ పార్టీలోకి ఫిరాయించేలా విపక్ష సభ్యులపై ఒత్తిడి ● బీజేపీలో చేరితే ఈడి కేసులుండవు, అరెస్టులు ఉండవ్ ● బీజేపీ ఓటమి భయంతోనే అరవింద్ కేజ్రీవాల్ వంటి విపక్ష నేతల అరెస్ట్ ● ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి భారతదేశంలో జరిగిన అతిపెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్స్ కుంభకోణమని, కార్పొరేట్ కంపెనీలపై ఈడి, సిబిఐ, ఐటీ సంస్థలను ప్రయోగించి వెలాది కోట్ల దోపిడీకి బీజేపీ పాల్పడిందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, యువజన విభాగం అధ్యక్షులు విజయ్ ముల్లంగి, నేతలు కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనిక లతోకలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.... ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ లకు బీజేపీ పేటెంట్ ఇచ్చి కార్పొరేట్ కంపెనీలపై దాడులు చేయించి, భయబ్రాంతులకు గురి చేసి, కొంతమంది కార్పొరేట్ కంపెనీల యజమానులపై కేసులు పెట్టి అరెస్టులు చేయించిందని, వీటి నుండి నుండి తప్పించుకోవడానికి, ఈ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసి వేలాదికోట్లు బీజేపీకి కట్టబెట్టాయని తెలిపారు. దేశంలోని 41 కార్పొరేట్ గ్రూపులు మొత్తం 56 ఈడి, సిబిఐ మరియు ఐటి దాడులను ఎదుర్కొన్నాయని, బిజెపికి మొత్తం రూ.2,592 కోట్లు విరాళంగా ఇచ్చాయని,వీటిలో రూ.1,853 కోట్లు దాడుల తర్వాత ఇవ్వబడ్డాయని చెప్పారు. ఇటీవల విడుదలైన ఎలక్టోరల్ బాండ్ డేటా ప్రకారం 16 షెల్ కంపెనీలు రూ.543 కోట్ల విరాళాల్లో బీజేపీకి రూ.419 కోట్లు విరాళంగా ఇచ్చాయని గుర్తు చేసారు. కార్పొరేట్ కంపెనీల నుండి బీజేపీ దోచుకున్న వేలాదికోట్ల విరాళాలకు బదులుగా దేశంలోని 38 కార్పొరేట్ గ్రూపులకు రూ.3.8 లక్షల కోట్లను ప్రాజెక్టులు మరియు కాంట్రాక్టులు కట్టబెట్టి, కార్పొరేట్ కంపెనీల యజమానులపై ఈడి, ఐటీ సంస్థలు పెట్టిన కేసులను నీరుగార్చి, వారి బెయిళ్ల మంజూరులో మోడీ ప్రభుత్వం సహాయపడిందని అన్నారు. ఆరోబిందో ఫార్మా డైరెక్టర్ పి. శరత్ చంద్ర రెడ్డి, మద్యం వ్యాపారి మాగుంట రాఘవ రెడ్డి ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసు నుండి తప్పించుకోవడానికి తమ కంపెనీలనుండి కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చి ప్రతిఫలంగా బెయిల్ పొందారని, బీజేపీ లబ్దిదారుడైన పి. శరత్ చంద్ర రెడ్డి అప్రూవర్ గా మరి తనపై ఉన్న కేసులను మాఫీ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని అయన వెల్లడించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పాత్ర ఏమిలేదని, ఈడీ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని, బీజేపీకి రూ.55 కోట్లు విరాళంగా ఇచ్చిన పి. శరత్ చంద్ర రెడ్డి కి ఈడి బెయిల్ మంజూరు చేయించి, అప్రూవర్ గా మర్చి అరవింద్ కేజ్రీవాల్ కు వ్యతరేకంగా సాక్ష్యం ఇప్పించి కేజ్రీవాల్ను ట్రాప్ చేయండి, జైలు నుండి విముక్తి పొందండి అనే పథకాన్ని బిజెపి అమలు చేసిందని అయన పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అంటే ప్రధాని నరేంద్ర మోడీకి భయం పట్టుకుందని, 'ఇండియా' కూటమి తరఫున అరవింద్ కేజ్రీవాల్ వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం చేస్తే బీజేపీ ఓటమి తప్పదని, మోడీ ఈడి ను ప్రయోగించి అరెస్ట్ చేయించాడని, అలాగే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం, బీజేపీ లోకి ఫిరాయించేలా విపక్ష సభ్యులపై ఒత్తిడి తేవడం వంటి తీవ్ర చర్యలకు పూనుకోవడం మోడీ చేస్తున్నాడని, ఇవన్నీ ఓటమి భయంతోనే చేస్తున్నాడని, నిరంకుశవాదులు స్వాభావికంగా భయపడతారని అయన అన్నారు. బీజేపీ ఓటమి భయంతోనే ఎన్నికల ముందు ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఏ పాత్రలేని అరవింద్ కేజ్రీవాల్ ను జైలు లో ఇరికించిందని, ఇంకా చాలామంది విపక్ష నేతలను ఇరికించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేస్తుందని, దేశ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ను ఓడించి తగిన గుణపాఠం చెబుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టెమ్ స్కిల్స్ ట్రైనింగ్



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : 50మంది బాలికలకు స్టెమ్ స్కిల్స్ ట్రైనింగ్ ఇచ్చారు. అర్థ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ మణికొండలో ఈ ట్రైనింగ్ ఇచ్చారు.స్టెమ్ అనగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథమేటిక్స్ సబ్జెక్టులపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ విద్యార్థులకు వెర్నియర్ కాలిపర్స్,స్క్రూగేజ్, కాన్కేవ్ కాన్వెక్స్ మిర్రర్స్ ఇతర పరికరాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ స్టెమ్ ఎక్స్పర్స్ కే.సంజీవ్కుమార్ ట్రైనింగ్ ఇచ్చారు. స్టెమ్ , లీప్– సోషల్ సైన్సెస్ ఎంటర్ప్రెన్యూయర్షిప్ ఇతర సబ్జెక్టు పై 7, 8 తరగతులు చదువుతున్న 430 బాలికలకు అవగాహన కల్పించారు.వీరి నుండి సైన్స్ పట్ల ఆసక్తిగల 50మంది బాలికలను ఎంపిక చేసారు.వీరికి స్టెమ్ ట్రైనింగ్ ఇస్తున్నారు.వీరికి పర్సనల్ స్టెమ్ కిట్ అందజేసారు.అందులో సైన్స్ మ్యాథమేటిక్స్ మొదలైన ప్రయోగాలు చేసే పరికరాలు ఈ కిట్ లో ఉంటాయి. వాళ్ళ అబ్జర్వేషన్స్ ను రికార్డు చేసుకునేందుకు రికార్డు బుక్ కూడా ఈ కిట్లో ఉంటుంది. ఐఐటీ హైదరాబాద్, మిథాని, బీడీఎల్, ఇతర సైంటిఫిక్సంస్థలకు తీసుకువెళ్తారు. స్టెమ్ ప్రాజెక్టు ద్వారా బాలికలకు సైన్స్ ట్రైనింగ్ ఇస్తూ వారి కెరీర్ను ప్రోత్సహించడమే సంస్థ లక్ష్యమని అర్థ్ డైరెక్టర్ సైకాలజిస్టు వనజా శ్రీపెరంబదూర్ పేర్కొన్నారు. 26సంవత్సరాలను అర్థ్సంస్థపూర్తిచేసుకుందని ఆమె తెలిపారు.బాలికలకు గ్రూప్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి సియాటిల్( యూఎస్ఏ) లోని ఈఐకేఏ– (ఐకా)ఆర్గనైజేషన్ ఇద్దరు విద్యార్థులు (ఎన్ఆర్ఐ )నాగతన్మయి, విశ్వ క్వేన్ లు బర్త్డే ఫండింగ్ అందజేసారు. ఉన్నత విద్య, సాంకేతిక విద్యలో ఇలాంటి ట్రైనింగ్లు ఉపయోగపడ్తాయని ఎన్.నిరంజన్ స్కూల్ హెడ్మాస్టర్ తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అర్థం చేసుకునే ప్రయత్నం చేసేకొద్ది బంధం బలపడుతుందని, అపార్థం అధికమయ్యేకొద్ది, బంధం బలహీనపడుతుందని, అపార్థాలకు తావులేని మీ దాంపత్యం అందరికీ ఆదర్శంతం కావాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో జరిగిన వివాహ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 2022 సెలక్టెడ్ పోలీస్ కానిస్టేబుల్స్ అభ్యర్థులకు ఆర్డర్ కాపీలు అందజేయాలి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రతిష్టాత్మకంగా 2022వ సంవత్సరంలో నిర్వహించిన పరీక్షలలో సెలక్టయిన తమకు ఆపాయిమెంట్ ఆర్డర్ కాపీలు అందించి తమను ఆదుకోవాలని 2022 పోలీస్ కానిస్టేబుల్స్ సెలక్టడ్ అభ్యర్దులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని కోరారు. కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ అభ్యర్దులైన తమకు ఆర్డర్ కాపీలు అందక పోవడంతో తీవ్ర ఆందోళనలో ఉన్నామని వారు పేర్కొన్నారు. ఇటీవల ఆర్డర్ కాపీలు ఇచ్చిన వారు కాకుండా మిగిలిన 15 వందల పిసి అభ్యర్దులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి త్వరితగతిన న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. బుధవారం వనస్థలిపురం పనామా చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొన్ని కుంటి సాకులు చెబుతు తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. సెలక్టెడ్ కానిస్టేబుల్ అభ్యర్దులకు క్రిమినల్, సిఆర్పిసి, బైండోవర్, ముందస్తుఅరెస్టులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పిట్టి కేసులు, విత్అవుట్ హెల్మెట్ డ్రైవింగ్, మాస్క్ పెట్టుకోకపోవడం తదితర చిన్నచిన్న కేసులను సాకులుగా చూపి తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. కోర్టు తమ కేసులను కొట్టి వేసినా కూడా తమకు ఆర్డర్ కాపీలు ఇవ్వకపోవడం పట్ల వారు ఆంధోళన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం కొత్తగా ఏర్పాటు అయిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సెలెక్టెడ్ కానిస్టేబుల్ అందరికి ఆర్డర్ కాపీలు అందజేసి వారి కుటుంబల్లో వెలుగులు నింపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2022 కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ అభ్యర్దులు సుమన్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, నాగరాజు, విజయ, అనురూప, విష్ణు, నరేష్, దత్తు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో దొడ్డి కొమరయ్య విగ్రహానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాథం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిద్దాం - వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుదాం

### మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమండతున్న ఎండల మూలంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు, సామాజీక సేవకులు చేపూరి శంకరయ్య సూచించారు. ఎండ తీవ్రతకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. కరోనా కష్ట కాలం మనకు ఎన్నో అనుభవాలను నేర్పిందని అందుకోసం ఆరోగ్య సంరక్షణ కోసం మనం నిపుణులు, వైద్యులు సూచించిన జాగ్రత్తలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం 10 గంటల తర్వాత అత్యవసరం తప్ప బయటకు వెల్లకపోవడమే మంచిదని, ఒక వేళ వెళ్లినా గొడుగుతప్పని సరిగా వాడా లని, వదులైన తెల్లని, లేత రంగు కాటన్ నూలు వస్త్రాలు ధరించాలని, నెత్తిపై టోపి లేదా రుమాలు పెట్టుకోవాలని కోరారు. తరుచు నీరు సేవించడంతో పాటు మజ్జిగను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఒక వేళ వడదెబ్బకు గురైన వారిని చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తు ఉండాలని, శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటె తక్కువ స్థాయికి వచ్చేవరకు ఫ్యాను కింద ఉంచాలని, ఆశించిన స్థాయిలో మార్పు లేని పక్షంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఈ సందర్భంగా చేపూరి శంకరయ్య తెలియజేశారు.

# వివేకానంద హైస్కూల్‌లో అంబరాన్ని తాకిన గ్రాడ్యుయేషన్ డే సంబరాలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ ఉషోదయాకాలనీలోగల ప్రముఖ విద్యాసంస్థ అయిన వివేకానంద హైస్కూల్‌లో బుధవారం సాయంత్రం గుడిమల్కాపూర్‌లోని ఎస్.బి.ఐ.కాలనీ కమ్యూనిటీహాల్‌లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్.ఆర్.ఐ.ఇంటర్ నేషనల్ ఏడ్యుకేషనల్ కన్సల్టెంట్ అండ్ ట్రైయినర్స్ సి.ఈ.ఓ. మేడా వేంకట కృష్ణారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలను చదువుల్లో ఏవిధంగా తీర్చిదిద్దాలి,వాళ్ళల్లో క్రమశిక్షణ,వ్యక్తిత్వాన్ని ఏవిధంగా పెంపొందించాలో అనే విషయాలమీద తల్లిదండ్రులు పూర్తి దృష్టిని కేంద్రీకరించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును చక్కదిద్దడంలో అటు ఉపాధ్యాయుల ఇటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. పాఠశాల చైర్మన్ కమలేష్‌కుమారి ,కె.రేష్మా రెడ్డిలు ప్రసంగిస్తూ తమ పాఠశాలలో చదివే చిన్నారులను చదువుల్లో ఏవిధంగా రాణించేందుకు తమవంతు పూర్తి దృష్టిని కేంద్రీకరించి,వారికి తగిన విద్యా భోధనను చేస్తున్నట్లు వారు చెప్పారు. చిన్నారులు చదువులో ఏకాగ్రతను పెంచే దిశగా తమ పాఠశాల టీచర్లు తమవంతు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల చిన్నారులు,విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేదిశగా వారిని తీర్చిదిద్దుతున్నామన్నామని, కనుమరుగైపోతున్న కబడ్డీ ఆటలో మరింత ప్రొత్సహించేందుకు తమ పాఠశాల విద్యార్ణిణులు కబడ్డీ ఆటలో తమ ప్రతిభను కనబర్చి,ఎన్నో పతకాలను సాధిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. చిన్నారులకు బాల్య దశలోకూడ చదువుపట్ల పూర్తి శ్రద్ధను కనబర్చేవిధంగా వారికి



పలు రకాల ఆటల పరికరాలతో తగిన అవగాహన కల్పించి,చదువుపట్ల, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలపట్ల మరింత శ్రద్ధను కనబర్చేవిధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాల చిన్నారులచే ప్రత్యేకంగా గ్రాడ్యు యేషన్ డేనుకూడ నిర్వహించి, వారిని మరింత ప్రొత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రైయిూస్ ఫాతీమాకూడ పాల్గొని ప్రసంగించారు. చివరగా విద్యార్థిని,విద్యార్థులు,చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి. చివరగా మంజుల మేడమ్ వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, సిబ్బంది,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అద్దెకు తీసుకొని....ఆదిలాబాద్ లో అమ్మేస్తున్నారు

## లాంగ్ డ్రైవ్ కోసమని కార్లను అద్దెకు తీసుకుని విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్న పోలీసులు





మాదాపూర్,మేజర్ న్యూస్ : లాంగ్ డ్రైవ్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని అమ్ముకుంటున్నా ముఠాను మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మాదాపూర్ ఏసీపీ సీహెచ్.శ్రీకాంత్ విలేకరుల సమావేశంలో వివరించారు. ఆదిలాబాద్ జిల్లా రామగుండంకు చెందిన హరీష్ కుమార్ కుందారవు, మడెల్ల అభిషేక్, ఎల్కపల్లి కోమలేశ్వర్, ఏలూరి ప్రేమ్ కుమార్ ముఠాగా ఏర్పడి లాంగ్ డ్రైవ్ కార్లను లీజుకు తీసుకుని వాటిని తాకట్టుపెట్టడం లేదా అమ్మేయటం చేస్తున్నారు. వీరిలో ప్రధాన నిందితుడైన హరీష్ కుమార్ లాంగ్ డ్రైవ్ కార్లను బుక్ చేస్తాడు. మిగతా ముగ్గురు నిందితులు మడెల్ల అభిషేక్, ఎల్కపల్లి కోమలేశ్వర్, ఏలూరి ప్రేమ్ కుమార్లను ఆయా అద్దె కార్ల యజమానుల వద్దకు పంపి నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి కార్లను అద్దెకు తీసుకుంటారు. వాటిని తీసుకువచ్చి ప్రధాన నిందితుడైన హరీష్ కుమార్ కు అప్పగిస్తారు. అతను వారి వద్ద నుండి కార్లను తీసుకుని ముగ్గురికి ఒక్కొరికి రూ.35 వేల నుండి రూ.50 వేల వరకు కమీషన్ ఇస్తాడు. ఆ తర్వాత నిందితుడు హరీష్ ఆ కార్లను ఆదిలాబాద్కు తీసుకెళ్లి తనకు అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయని చెబుతూ ఆ కార్లను గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తాకట్టు పెడతాడు. వారు ఒరిజినల్ వాహన పత్రాలను అడిగినప్పుడు, అతను ప్రస్తుతం తన వద్ద పై పత్రాలు లేవని వారిని నమ్మించేలా చేస్తాడు. అవసరం అయితే వాటిని తరువాత ఇస్తానని వారికి హామీ ఇస్తాడు.ఈ విధంగా ప్రధాన సూత్రధారి ఒక్కో కారుకు రూ.4 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు డబ్బులు తీసుకుంటాడు. వచ్చిన డబ్బుతో హరీష్ విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. ఇప్పటి వరకు పై నలుగురు నిందితులు మాదాపూర్ లాంగ్ డ్రైవ్ కార్ల నుండి పలు కార్లను తీసుకొని విక్రయించారు. వీటి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని ఏసీపీ తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు పక్కా సమాచారంతో నిందితులను అరెస్ట్ చేశారు. అలాగే కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేధించిన పోలీసులను ఏసీపీ శ్రీకాంత్ అభినందించారు. ఈ సమావేశంలో మాదాపూర్ సీఐ మల్లేష్, ఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# యావత్ భారతదేశం ప్రధాని నరేంద్ర మోదీని మూడవసారి కూడా ప్రధానిగా ఉండాలని కోరుకుంటున్నారు

## ఎల్బీనగర్, ఢిఫెన్స్ కాలనీలలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో ఈటల రాజేందర్



డిప్యూటీ సిటీ ఇన్చార్జి మేజర్ న్యూస్ : ఎన్నికలలో రెండవసారి గెలుపొందడమంటేనే మామూలు కాదనీ, అలాంటిది మూడవసారి ఎన్నికలలో గెలుపొందడం అనేది అద్భుతమనే చెప్పాలనీ, నేడు యావత్ భారతదేశం ప్రధాని నరేంద్ర మోదీని మూడవసారి కూడా ప్రధానిగా ఉండాలని కోరుకుంటున్నారనీ బిజెపి సీనియర్ నేత ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఎల్బీనగర్, ఢిఫెన్స్ కాలనీలలో బ్రేక్ఫాస్ట్ మీటింగ్లో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.... నరేంద్రమోడీ మాట్లాడితే ఒక సందేశం ఇస్తున్నట్లే ఉంటుందని, ప్రపంచానికే భారత్ను తిరిగి విశ్వగురు స్థానంలో నిలబెట్టారని కొనియాడారు. మోదీ యోగాని ప్రపంచానికి పరిచయం చేసి, అంతర్జాతీయ యోగా డే ను ప్రపంచ వ్యాప్తంగా పాటించేలా చేశారని, భారతీయ సంస్కృతిని, విశ్వాసాన్ని సమున్నతంగా నిలిపేవాడే నిజమైన పాలకుడు అనేది మోదీ భావన అన్నారు. దేశ సంస్కృతిని కాపాడడం కూడా పాలకుని విధినని, గతంలో పాలకుల అఘాయిత్యాల వల్ల భారత దేశంలో ప్రముఖ దేవాలయాలు ఎన్నో దోపిడీకి గురయ్యాయనీ, అలాంటి దేవాలయాలను ఎన్నింటినో వునరుద్ధరించార తెలిపారు. ప్రతీ ఊరికీ గుడి ఉండాలని ప్రజలు కోరుకుంటారని, నరేంద్ర మోడీ మన వురాణాలలో ప్రముఖ ఇతిహాసమైన రామాయణానికి గౌరవం ఇచ్చి, అయోధ్య రామాలయాన్ని తిరిగి నిలబెట్టి ప్రజల మనస్సులు చూరగొన్నారన్నారు. ఇతర మతాల వారితో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, దశాబ్దాల తరబడి హిందువులు కోరుకుంటున్న మందిర నిర్మాణం జరిగేలా చేసిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందన్నారు. దేశం సుభిక్షంగా సుస్థిరంగా ఉండాలంటే మళ్ళీ మోడీ రావాలనీ, అబ్ కీ బార్... చార్ సౌ పార్ అనేది ప్రజల నినాదమనీ, అందులో మల్కాజిగిరి కూడా ఉండాలని, నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు.

# స్కార్పియస్ ట్రాకర్స్, ప్రపంచవ్యాప్తంగా 1000 మేఘ వాట్ల కాంట్రాక్ట్ ఆర్డర్ల మైలురాయిని సాధించింది

GENSOL

GENSOL ENGINEERING LIMITED

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ప్రముఖ సోలార్ ట్రాకింగ్ టెక్నాలజీ కంపెనీ, జెన్సోల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన స్కార్పియస్ ట్రాకర్స్ భారత్, జపాన్, సౌదీ అరేబియా, ఉగాండా దేశాల్లో కాంట్రాక్టు ఆర్డర్లలో 1000 మెగావాట్ల మైలురాయిని చేరుకోవడం విశేషం. గ్లోబల్ సోలార్ ట్రాకింగ్ పరిశ్రమలో కీలక ఆటగాడు. శ్రేష్ఠతకు స్థిరమైన నిబద్ధతతో, స్కార్పియస్ ట్రాకర్స్ నమ్మకమైన మరియు బ్యాంకింగ్ చేయగల సింగిల్-యాక్సిస్ ట్రాకర్లను అందించడంలో ముందు ంది. మెయింటెనెన్స్-ఫ్రీ బేరింగ్లు, రియల్-టైమ్ జి.పి.ఎస్- ఎనేబుల్డ్ ట్రాకింగ్, (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), సూపర్వైజరీ కంట్రోల్ మరియు డేటా అక్విజిషన్ ఫీచర్లతో కూడిన అత్యాధునిక సోలార్ ట్రాకింగ్ టెక్నాలజీ సౌర విద్యుత్ ఉత్పత్తిలో సామర్థ్యం మరియు పనితీరు కోసం కొత్త బెంచ్మార్క్లను సెట్ చేసింది. .ఈ ముఖ్యమైన మైలురాయిని చేరుకోవడంపై స్కార్పియస్ ట్రాకర్స్ సి . ఈ .వో శైలేష్ వైద్య వ్యాఖ్యానిస్తూ, 1000 మెగావాట్ల కాంట్రాక్ట్ ఆర్డర్ల మార్కును దాటడం ఒక మైలురాయి మాత్రమే కాదు, సామర్థ్యాన్ని పెంచే అత్యుత్తమ-తరగతి సోలార్ ట్రాకింగ్ సొల్యూషన్లను అందించడంలో మా అచంచలమైన అంకితభావానికి నిదర్శనం. మా క్లయింట్ల కోసం విశ్వసనీయత మరియు ఖర్చు-ప్రభావం. ఈ ఘనత సంవత్సరాలుగా మా బృఎందం యొక్క కృాఎషి మరియు అంకితభావం యొక్క ఫలితం. ప్రపంచ శక్తి పరివర్తన ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి ప్రపంచ మరియు స్థానిక భాగస్వాములతో సహకరించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# ఎమ్మార్ఐ అన్నది అన్ని సందర్భంలో సొల్యూషన్ కాదు

## సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు



డిప్యూటీ సిటీ ఇన్చార్జి మేజర్ న్యూస్ : గాంధీ ఆసుపత్రిలో ఎమ్మార్ఐ అదే రోజున అత్యవసర కేసుల కోసం మరియు స్ట్రోక్ పేషెంట్ల కోసం వెంటనే చేయబడుతుంది. సెలెక్టివ్ కేసుల కోసం ఎమ్మార్ఐ 2 నుండి 3 రోజులలో పూర్తి చేయబడుతుంది. గాంధీ ఆసుపత్రి మరియు ఉస్మానియా ఆసుపత్రి నుండి రిఫర్ చేయబడిన కేసుల సంఖ్య ఎమ్మార్ఐ రోగుల సంఖ్య పెరగడం వలన, మేము గాంధీ ఆసుపత్రిలో అనేక ఎంఆర్ఐస్కాన్లను చేస్తున్నాము. చాలా సందర్భాలలో ఎన్ఆర్ఐ అత్యవసరం కాదు మరియు వ్యాధి యొక్క వురోగతి మరియు రోగ నిరూపణను తెలుసుకోవడానికి ఇది చేయబడుతుంది కానీ చికిత్స వెంటనే ప్రారంభించబడుతుంది మరియు ఎమ్మార్ఐ కోసం వేచి ఉండదు.

# వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా దావతే

## - ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,వల్లబ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వల్లబ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దావతే ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్,మల్కాజీగిరి జిల్లా ఆడిట్ రిజిస్టర్ రవీందర్,పెద్దలు సయ్యద్ జహంగీర్,సయ్యద్ సంధానిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులు,టి.ఎన్.జి.ఓ. జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,కె. ఆర్.రాజ్‌కుమార్,ఓమర్‌ఖాన్,మహ్మద్ ముజీబ్,వైదిక్,ఖాలీద్, బి.శంకర్,శ్రీధర్‌నాయుడు,కుతుబుద్దీన్ మహ్మద్ అబ్దుల్ వహీద్,మహ్మద్ అక్రమ్,అసుద్దీన్ హుస్సేనీ, ఉస్మాన్ అలీ ఉస్మాని,రామకృష్ణారెడ్డి, సీమా ముజీబ్‌హుస్సేనీ,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అందరికి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ గంగా జమున తహజీబ్ నిర్వహించడంలో ముజీబ్ హుస్సేనీకి సాటి ఏవరులేరని పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ దేవుడు తనకు ఇచ్చిన అరుదైన అవకాశంను నలుగురికి అన్నదానం ఇంత మంచి కార్యక్రమం చేయడానికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం తన కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదన్నారు.

# ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు నేతృత్వంలో కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్స్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్ల మొదటి ర్యాండమైజెషన్ ప్రక్రియ గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ప్రతినిధులకు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే జిల్లాలోని నారాయణఖేడ్, అందోల్ (ఎస్ సి) , జహీరాబాద్ , సంగారెడ్డి , పటాన్ చెరు సెగ్మెంట్స్ వారీగా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, అయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ వాటిని భద్రపరుస్తామని కలెక్టర్ తెలిపారు. ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 1616 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్ లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 40 శాతం వి.వి.ప్యాట్ లను రిజర్వ్ లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఐదు సెగ్మెంట్స్ లో గల 1616 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలో 298 పోలింగ్ కేంద్రాలకు 372 కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, 417 వి వి ప్యాట్ లను , అందోల్ (ఎస్ సి) , నియోజకవర్గానికి 313 పోలింగ్ కేంద్రాలకు, 391కంట్రోల్ యూనిట్ లు, 391 బ్యాలెట్ యూనిట్లు,438 వివి ప్యాట్ లను, జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో 313 పోలింగ్ కేంద్రాలకు 391 కంట్రోల్ యూనిట్లు,391 బ్యాలెట్ యూనిట్లు, 438 వి వి ప్యాట్ లు, సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలో 281 పోలింగ్ కేంద్రాలకు 351 కంట్రోల్ యూనిట్లు,351 బ్యాలెట్ యూనిట్లు,393 వివి ప్యాట్ లు, పటాన్ చెర్వు నియోజకవర్గం పరిధిలో 411 పోలింగ్ కేంద్రాలకు 513 కంట్రోల్ యూనిట్లు, 513 బ్యాలెట్ యూనిట్లు, 575 వివి ప్యాట్ లు, మొత్తం 2018 సియు లు, 2018 బి యు లు, 2216 వి వి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంబజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు.

ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , ఆర్ డి ఓ లు వసంత కుమారి ,రాజు, పాండు ,కలెక్టరేటు ఏ ఓ పరమేశ్ ,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ అంథోని, సి పి ఎం పార్టీ నుండి అడివయ్యా ,భారతీయ జనతా పార్టీ నుండి విష్ణు , బి ఆర్ ఎస్ పార్టీ నుండి తారాసింగ్, ఇ.డి.ఎం. ఉదయ్ ,సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధుల్లో పాల్గొనే పి ఓ, ఏ పీ ఓ సిబ్బందికి శిక్షణ కోసం ఉద్దేశించిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గానికి సంబంధించి మెదక్ పట్టణంలోని తారకరామా నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పిఓ, ఏపీఓ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే పీఓ లు, ఏపీఓ లు,లకు పోలింగ్ విధులు, నిర్వహణపై ఎన్నికల నిబంధనల మేరకు పకడ్బందీగా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. మెదక్ నియోజకవర్గం సంబంధించి ప్రొసిడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు మొత్తం-577 మంది, నర్సాపూర్ నియోజకవర్గానికి సంబంధించి 464 పిఓ, ఏపీఓ శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 4, 6 వ తేదీల్లో పీఓ లు, ఏపీఓ లకు ఉదయం నుండి సాయంత్రం వరకు, శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ కేంద్రాలకు వచ్చే సిబ్బందికి భోజన సదుపాయం, త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టర్ ఆర్డీవో రమాదేవి తాసిల్దార్ శ్రీనివాస్ డిఎస్ఓ రాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్, రామాయంపేట తాసిల్దార్

# రెండు లక్షల చెక్కు అందజేత

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఏపీజీవీబీ మంజీరా గ్రామీణ వికాస బ్యాంక్ రాయికోడ్ బ్రాంచ్ మేనేజర్ చేతుల మీదుగా పి ఎం జె జె బి వై చెక్ అందజేత రాయికోడ్ మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన రాగాపురం మీన ప్రమాద వశాత్తు మరణించడం జరిగింది. తను రాయికోడ్ లో గల ఏపీజీవీబీ బ్యాంకులో బ్యాంకు అధికారుల సూచనతో పి ఎం జె జె బి వై ఇన్సూరెన్స్ చేసుకోవడం జరిగింది.అ ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరిగింది దాని ద్వారా వచ్చిన రెండు లక్షల 2,00,000 ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయిన తన భర్త రాగాపురం మల్లేష్ కు ఏపీజీవీబీ రాయికోడ్ బ్రాంచ్ మేనేజర్ సురేంద్ర గారి చేతుల మీదుగా రెండు లక్షల చెక్కును అందించడం జరిగింది. అనంతరం బ్యాంక్ మేనేజర్ సురేంద్ర మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడికి ఇన్సూరెన్స్ చేపించి కృషి చేసి దానివల్ల ఖాతాదారుల కుటుంబాలకు మేలే చేసే వారి కుటుంబాలకు ఎంతోగానో మీరు జరుగుతుంది అని చెప్పడం జరిగింది చనిపోయిన వ్యక్తి కి ఉన్న చిన్న పిల్లలను బ్యాంక్ అధికారులు బాగా చదువుకొని మంచి పొజిషన్ కి రావాలని మోటివేషన్ చేశారు. ఈ యొక్క కార్యక్రమం లో బ్యాంక్ అధికారులు మరియు సిరూర్ గ్రామ రాగాపురం అంజన్న తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : ఎవరైనా అక్రమంగా మద్యం వికరిస్తే చర్యలు తప్పవని ఎస్సై షేక్ యునుస్ అహ్మద్ అలీ అన్నారు. మంగళవారం రాత్రి దుల్మిట మండలంలోని లింగాపూర్ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గ్రామానికి చెందిన దేవరబోయిన రమేష్ వద్ద 16 మద్యం బాటిల్ పట్టుకొని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పొదుపు సంఘం ఆధ్వర్యంలో భీమా నగదు అందజేత



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఐలేని మహేందర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో రూ.81,609 బీమా నగదును మృతుని నామినికి అందజేశారు. కార్యక్రమంలో సంఘం సమితి అధ్యక్షుడు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి,గణకులు బండారు రాజేందర్,సంఘం అధ్యక్షుడు సంఘ రవి,రమేష్,పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ రక్షణ యాత్ర విజయవంతానికి పిలుపు



బెజ్జంకి,సూర్యన్యూస్: జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర చేపట్టినట్లు అందులో భాగంగా ఏప్రిల్ 5న కరీంనగర్ లో చేపట్టే రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,మాల సాంస్కృతిక సారథి రాష్ట్ర చైర్మన్ ఎలుక దేవయ్య హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల శేఖర్ బాబు,మండలాధ్యక్షుడు దీటి బాలనర్సు,మల్లయ్య, ప్రవీణ్,రాజు,శంకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.